# మా ఇళ్ల మధ్య సెల్ టవర్ వద్దే వద్దు పైసలు మీకు రోగాలు మాకా అంటున్న 60వ డివిజన్ ప్రజలు







**తొలిసమయం, కొత్తగూడెం, ఏప్రిల్ 15 :** జన నివాసాల మధ్య సెల్ టవర్ నిర్మాణం చేపట్టవద్దని డిమాండ్ చేస్తూ కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 60 వ డివిజన్ కూలిలైన్ వాసులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజాతినిధులు, స్ధానికులు నిరసన వ్యక్తం చేశారు. బుధవారం సాయంత్రం 60వ డివిజన్ పరిధిలోని కూలిలైన్ లో ఓ బహుళ అంతస్తు పైన నిర్మిస్తున్న సెల్ టవర్ నిర్మాణాన్ని అడ్డుకుని కాలనీవాసులు ఆందోళన చేపట్టారు. ఆ భవన యజమాని కానీ సదరు సెల్ టవర్ ఏర్పాటు చేస్తున్న సంస్థ ప్రతినిధులు కానీ చుట్టుపక్కల వారితో చర్చించకుండా సెల్ టవర్ నిర్మాణం చేయడం సరికాదని సెల్‌టవర్ నిర్మాణం జరిగితే రేడియేషన వల్ల అనారోగ్య సమస్యలు తమకు తలెత్తుతాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెల్ టవర్ నిర్మాణం వల్ల ఆ భవన యజమానికి అద్దె రూపంలో నగదు చేకూరడం తప్ప స్ధానికులకు ఒరిగేదేమీ లేదన్నారు. తక్షణమే సెల్‌టవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. సెల్ ఫోన్ సిగ్నల్ పెంచేందుకు ఇంత తక్కువ ఎత్తులో ఏర్పాటు చేస్తున్న ఈ సెల్ టవర్ వల్ల వెలువడే రేడియేషన్ కారణంగా స్ధానికులు తీవ్ర అనారోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మాకు అన్ని అనుమతులున్నాయంటూ తమ అభిప్రాయాలను తెలుసుకోకుండా జన వాసాల మధ్య ఈ నిర్మాణం చేపట్టడం సరికాదని మండి పడ్డారు. తమ నివాస ప్రాంతంలో ఈ సెల్ టవర్ పర్మిషన్ ఏర్పాటు చేయకుండా ఆపి కూలిలైన్ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రభుత్వ అధికారులను, ప్రజాప్రతి నిధులను వేడుకుంటున్నామన్నారు.